


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

6 పేజీలు

గురువారం 19, సెప్టెంబరు 2024





## ప్రపంచ పర్యాటక దినోత్సవ

# పోటీల నిర్వహణ




**ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల గోడ పత్రిక ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**ఈనెల సెప్టెంబర్ 27న జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల నిర్వహణ: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి, సెప్టెంబర్ 18: నేటి బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఈనెల సెప్టెంబర్ 27న జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఆవిష్కరించి జిల్లాలో సదరు పోటీలలో ఔత్సాహికులు పాల్గొని ఉత్తమ వీడియోలు/ రీల్స్ తయారు చేయాలని వాటికి బహుమతులు ఉంటాయని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 27న జరగనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరపతి జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రాల సమాచారాన్ని పర్యాటకులకు తెలియజేసి పర్యాటకులను ఆకట్టుకుని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఉత్తమమైన వీడియోలు/ రీల్స్ పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పోటీలను రెండు విభాగాలుగా కేటగిరీ 1, కేటగిరి 2 గా విభజించడం జరిగిందని తెలిపారు. కేటగిరి 1 లో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం (తిరుమల),శ్రీ గోవిందరాజస్వామి ఆలయం(తిరుపతి), శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ( తిరుచానూరు), శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం (అప్పలాయగుంట), శ్రీ పరశురామేశ్వర స్వామి ఆలయం ( గుడిమల్లం), శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం ( శ్రీ కాళహస్తి), శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం (నారాయణవనం), శ్రీ వేదనారాయణ స్వామి ఆలయం ( నాగలాపురం), శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయం ( సురుటుపల్లి), వాటిపై ఒక నిమిషం నిడివి గల వీడియో, 15 - 30 సెకండ్ల రీల్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. కేటగిరి 1 లో అత్యుత్తమ వీడియో లేదా రీల్స్ సమర్పించిన వారికి మొదటి బహుమతిగా రూ. 1,00,000/-, రెండవ బహుమతి గా రూ. 50,000/-, మూడవ బహుమతి గా రూ. 25,000/- అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

కేటగిరి 2 లో భాగంగా తిరుపతి జిల్లాలోని ప్రముఖ విశ్రాంత మరియు ఆకర్షిత పర్యాటక ప్రదేశాలైన ఎస్ వి జూలాజికల్ పార్క్ (తిరుపతి), కళ్యాణి డ్యాం, చంద్రగిరి కోట, తలకోన జలపాతం, తలకోన, మామండూరు ఎకో టూరిజం, కైలాసనాథ కోన జలపాతం, శ్రీ సిటీ (సత్యవేడు), తూపిలిపాలెం బీచ్ (వాకాడు), ఇరకం ఐలాండ్, పులికాట్ లేక్, నేలపట్టు పక్షుల

5 లో



## ఎమ్మెల్యేతో డి టి ఓ మర్యాద పూర్వక భేటీ

తిరుపతి:ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ను మర్యాద పూర్వకంగా జిల్లా రవాణా శాఖ అధికారి మురళీ మోహన్ కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మురళీ మోహన్ బుధవారం ఉదయం ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను కలిసి పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ సుబ్రహ్మణ్యం, రవాణా శాఖ సభ్యులు సునీల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.




## విజయవాడ తదితర ప్రాంతాలు వరదలతో రూ. 84,50,193 విలువగల సాయం

**అందించిన తిరుపతి జిల్లా యంత్రాంగం**

**నష్టపోయిన బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం అందించిన**

**ఆపన్న హస్తం కు తోడుగా మేము సైతం**

## కార్యకర్త కోసం ఆటో డ్రైవర్ గా మారిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...

2 లో



## అంతర్జాతీయ స్థాయి గోల్డ్ మెడల్ సాధించిన బివిఎస్ విద్యార్థిని

**అభినందించిన కమిషనర్**

నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక స్టోన్ హౌస్ పేట బివిఎస్ బాలికల పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని తుమ్మల పూజిత ఇటీవల భూటాన్ దేశంలో జరిగిన అంతర్జాతీయ "ఆట్యా - పాట్యా" ఛాంపియన్ షిప్ 2023 -24 క్రీడల్లో బంగారు పతకం సాధించింది. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ విద్యార్థినిని ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయములో ఘనంగా సత్కరించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాల విద్యార్థినిగా విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూనే క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆదర్శనీయం అని ప్రశంసించారు. అనంతరం పాఠశాల పిఈటీ అజయ్ మాట్లాడుతూ విద్యార్థిని పూజిత, ఖోఖో, అథ్లెటిక్స్, సాఫ్ట్ బాల్, ఆట్యా - నాట్యా క్రీడల్లో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచిందని, ఇప్పటివరకు 5 జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విజేతగా నిలిచిందని తెలిపారు. 2 సార్లు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో నెల్లూరు జిల్లా జట్టు రజతం, కాంస్యం పతకాలు గెలవడంలో ముఖ్య భూమిక పోషించిందని తెలిపారు. ఇటీవల ఆగస్టు 29వ తేదీన జాతీయ స్థాయి క్రీడా దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ వారు ఎంపిక చేయబడిన "ది బెస్ట్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఇన్ స్పోర్ట్స్ అవార్డ్ 2024" ను బివిఎస్ బాలికల మున్సిపల్ హై స్కూల్ సాధించడలో విద్యార్థిని పూజిత ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. ఇటీవల పాండిచేరీ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి "ఆట్యా - పాట్యా" పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు తరపున అత్యంత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో భూటాన్ దేశం లో సెప్టెంబర్ 12 వ తేదీన జరిగిన "8 వ సౌత్ ఆసియన్ ఆట్యా - పాట్యా ఛాంపియన్ షిప్ - 2024" భారత బాలికల జట్టులో స్థానం సాధించిన పూజిత బంగారు పతాకాన్ని కైవసం చేసుకుందని పిఈటీ అజయ్ ప్రశంసించారు. మొట్టమొదటి సారి ఈ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొన్న మొదటి క్రీడాకారిణిగా, అందులోనూ మన నెల్లూరు నగరం, మున్సిపల్ పాఠశాల విద్యార్థిని కావడం అభినందనీయం అని కమిషనర్ కొనియాడారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా కాకాని గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్ :వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం నియమించింది. గతంలో జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డిని మళ్లీ పార్టీ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షునిగా నియమించింది. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఆనం విజయకుమార్ రెడ్డిని, నెల్లూరు కార్పొరేషన్ పార్టీ పరిశీలకునిగా మాజీ మంత్రి పి. అనిల్ కుమార్ యాదవ్ ను, నెల్లూరు సిటీ నియోజకవర్గ అభ్యర్థిగా ఉన్న మహమ్మద్ ఖలీల్ అహ్మద్ ను వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పార్టీ కేంద్ర కార్యాలయం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## తాహసిల్దార్ కార్యాలయంలో ప్రజల దస్త్రాలకు




# భద్రత ఉన్నట్టా...? లేనట్టా...?





ఓజిలి, సెప్టెంబర్ 18, మనం న్యూస్ : ప్రజల దస్త్రాలను భద్రపరిచి అవసరమైన సమయంలో అందించాల్సిన అధికారులే దస్త్రాలను చిందర వందరగా పడేసిన సంఘటన తిరుపతి జిల్లా ఓజిలి మండలం తహసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో ఉన్న అన్ని రెవెన్యూ గ్రామాల దస్త్రాలను భద్రపరచాల్సి ఉంది. అయితే ఆ దస్త్రాలను భద్రపరచడంలో అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తహసిల్దార్ కార్యాలయం గదులు నాసిరికంగా ఉన్నాయనే నెపంతో ప్రజల దస్త్రాలను అధికారులు భద్రపరచాల్సిన విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. కొంతమంది గ్రామ రెవెన్యూ సహాయకులు కార్యాలయంలో చుట్టపు చూపు వ్యవహారంలో విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దస్త్రాలను భద్రపరిచే విషయంలో తహసిల్దార్ తో పాటు కిందిస్థాయి సిబ్బంది కూడా పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. అసలే ఓజిలి మండలంలో రెవిన్యూ పరమైన సమస్యలు అధికంగా ఉన్న నేపథ్యంలో దస్త్రాలను అధికారుల భద్రపరిచే విధానం అనేక రకాల అనుమానాలకు తావిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కార్యాలయంలో ఉన్న దస్త్రాలకు భద్రత లేకుంటే భవిష్యత్తులో రెవిన్యూ పరమైన సమస్యలు మండల పరిధిలో ఎక్కువ అవుతాయనే ప్రచారం జోరుగా జరుగుతుంది. కార్యాలయ పరిసర ప్రాంతా లను పట్టించుకోవలసిన అధికారులు నిర్లక్ష్య ధోరణితో విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజల దస్త్రాలను కార్యాలయంలో భద్రపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# సచివాలయాల్లో కానరాని స్వచ్ఛహిత


ఓజిలి, సెప్టెంబర్ 18, వుదయంన్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛహిత కార్యక్రమం గ్రామ సచివాలయాల్లో పాటించిన వైనం తిరుపతి జిల్లా ఓజిలి మండలం చిలమానుచేను గ్రామ పరిధిలో చోటు చేసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛ రహిత స్వచ్ఛహిత కార్యక్రమాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛహిత కార్యక్రమం అమలకు ప్రత్యేక అధికారులు నియమించి కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించింది. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనలను క్షేత్రస్థాయి సిబ్బంది అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో సిబ్బంది నామ మాత్రపు ర్యాలీలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే విమ ర్శలు ఉన్నాయి. ఇందుకు నిదర్శనం చిలమానుచేను గ్రామ సచివాలయ కార్యాలయంలో చెత్తాచెదారం, దుమ్ము ధూళితో నిండి అపరిశుభ్రంగా ఉన్నా సిబ్బంది పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు చర్చించుకోవడం విశేషం. సిబ్బంది విధులు నిర్వహించే కార్యాలయాలే అపరిశుభ్రంగా ఉంటే గ్రామాలలో ప్రజలను ఏ మేరకు చైతన్య పరుస్తారోనని ప్రజల విమర్శలకు గుప్పిస్తున్నారు. స్వచ్ఛహిత కార్యక్రమం పేరిట అనేక మంది సిబ్బంది కార్యాలయాలకు వెళ్లకుండా స్వంత పనులు చేసుకుంటున్నారని ప్రజల బాహాటంగా విమర్శిస్తున్నారు. పాఠశాలలోని పిల్లలకు, గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛహిత కార్యక్రమంపై అవగాహన కల్పించాల్సిన సిబ్బందే వారి విధులు నిర్వహించే కార్యాలయాన్ని అపరిశుభ్రంగా ఉంచుకోవడంపై వారి పనితీరుపై ప్రజల పెదవి విరుస్తున్నారు. సచివాలయాలను పరిశీలించాల్సిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ఇటు ప్రజలకు అటు పిల్లలకు నీతులు చెప్పే సచివాలయాల సిబ్బంది వారి విధులు నిర్వహించే స్వంత కార్యాలయాలను అపరిశుభ్రంగా ఉంచుకోవడంపై ప్రజలు బాహాటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయాలను సిబ్బంది పరిశుభ్రంగా ఉంచుకునేలా సూచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వై సి పి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ గా చంద్రశేఖర్ రెడ్డి



5 లో

## నెల్లూరు పార్లమెంట్ ఇన్చార్జ్ గా ఆదాల



5 లో

## కన్నుల పండుగల చండీ హెూమం



చౌడేపల్లి సెప్టెంబర్ 18 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో కన్నుల పండుగల చండీ హెూమాన్ని నిర్వహించారు ప్రతినెల పౌర్ణమి రోజున ఈ హెూమాన్ని నిర్వహించడం వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందని వేద పండితులు అంటున్నారు దీంతో అమ్మవారి సన్నిధానంలో మండపం నందు వేద పండితులు గోవర్ధన శర్మ ఆధ్వర్యంలో పౌర్ణమిన చండీ హెూమాన్ని దంపతుల సమక్షంలో కన్నుల పండుగల నిర్వహించారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ అధికార సిబ్బంది సేవలందించారు.

## అత్తిగారిగుట్ట శివాలయంలో ఘనంగా పౌర్ణమి పూజలు..



గుడిపాల. సెప్టెంబర్ 18 మనం న్యూస్ గుడిపాల మండలంలోని 197 రామాపురం సమీపంలో అతిగారిగుట్టలో వెలసిన శివాలయంలో బుధవారం ఘనంగా పౌర్ణమి పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా శివలింగాన్ని విశేషాలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలతో హారతులు ఇచ్చారు అనంతరం స్వామి వారి సేవల కోసం చేసిన భక్తజనులకు అన్నదాన కార్యక్రమం స్వామి ప్రసాదాలు వితరణము చేశారు సందర్భంగా ఇటీవల రెండు రోజులకు ముందు అతిగారిగుట్టలో నూతన హనుమంతుని విగ్రహ ప్రతిష్ట జరిగింది ఈ సందర్భంగా ఆలయ స్వామి వారు సూర్యకిరణానంత మాట్లాడుతూ భక్తులు ప్రజల నుండి ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందించవలసిందిగా కోరారు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన

### ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించినజిల్లా ఏఎస్పీ నాగేశ్వరరావు.




బంగారుపాలెం సెప్టెంబర్ 18. మనం న్యూస్: చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం,బంగారు పాలెం మండలం, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు ఈనెల 20వ తేదీ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాక సందర్భంగా, బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రి నందు కిడ్నీ డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించుట కొరకు విచ్చేయుచున్నారు.పర్యటన ఏర్పాట్లలో ముందస్తుగా భద్రత చర్యల్లో భాగంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు జిల్లా ఏఎస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి ఇలియాజ్ భాష, ఎస్పీ ఇన్స్పెక్టర్ భాస్కర్,పరివేక్షించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ కే శ్రీనివాసులకు, హాస్పిటల్ వైద్య సిబ్బందికి పలు సూచనలు సూచించారు.

## ఘనంగా సామూహిక సీమంతాలు



పాకాల, సెప్టెంబర్ 18,మనం న్యూస్:చంద్రగిరి ప్రాజెక్ట్ దామలచెరువు సెక్టార్ ఎల్లంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ ఒకటి నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న ఈ కార్యక్రమం మూడవ వారంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు అంగన్వాడీ టీచర్ వై హంస వేణి ఆశ ఏఎన్ఎం పాల్గొన్నారు

## గ్రీన్ అంబాసడర్లు, కుటుంబ సభ్యులకు వైద్య ఆరోగ్య పరీక్షలు....



పాకాల, సెప్టెంబర్ 18,మనం న్యూస్:తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం స్వచ్చత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ అంబాసడర్లు,వారి కుటుంబ సభ్యులకు వైద్య ఆరోగ్య పరీక్షలు చేసి పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు.అదేవిధంగా ఊట్లవారిపల్లి ఎంపీపీ స్కూల్ పిల్లలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాలను పంపిణీ,అన్నప్రాసన కార్యక్రమం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి చేతుల మీదుగా స్థానిక నాయకుల సమక్షంలో చేసారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్,ఈఓపిఆర్డి మాలతి,ఎంపీటీసీ సురేష్,మర్యాదన్న,కిరణ్,సర్పంచ్ గౌరి శంకర్,సచివాలయ సిబ్బంది,ఐసిడిఎస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 80 శాతం రాయితీతో రైతులకు ఉలవలు.

### మదనపల్లి వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్.



మదనపల్లి సెప్టెంబర్ 18, న్యూస్ మనం న్యూస్ : ప్రత్యామ్నాయ పంట పథకం ద్వారా 80 శాతం రాయితీ పైన 324 క్వింటాళ్ల ఉలవలు విత్తనం మదనపల్లి మండలానికి కేటాయించారని మదనపల్లి వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు. అల్ప వర్ష పాతం వలన పంటల సాగు తక్కువుగా వున్నందున, పంట సాగు పెంచేందుకు ఈ విత్తనాలను ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు అందజేయ బడునని పేర్కొన్నారు. అవసరమైన రైతులు ముందుగా తమ వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రం నందు పేర్లు నమోదు చేసు కోవలని కోరారు. ఒక ఎకరాకు 10 కిలోల చొప్పున, 10 కిలోల బస్తా ధర రాయితీ మినహా యించి రైతు రూ.174 గా చెల్లించ వలసినదిగా నిర్ణయించ బడిందన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గరుడ సేవ ఏర్పాట్లపై అదనపు ఈవో సమీక్ష





తిరుమల,18సెప్టెంబర్,మనం న్యూస్: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు కేవలం రెండు వారాలు మాత్రమే సమయం ఉన్నందున, అక్టోబర్ 8వ తేదీన జరగనున్న గరుడసేవ కోసం అన్ని విభాగాల ఏర్పాట్లపై అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో బుధవారం సాయంత్రం అదనపు ఈవో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా గ్యాలరీలలోనికి ప్రవేశం, నిష్క్రమణ, హెూల్డింగ్ పాయింట్లు, అన్నప్రసాద వితరణ, యాత్రికుల రద్దీ నిర్వహణ, పోలీసుల భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచడం, భక్తుల రవాణా, పార్కింగ్, బారికేడింగ్ తదితర అంశాలపై అదనపు ఈవో సుదీర్ఘంగా సమీక్షించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, మెరుగైన సమాచారం కోసం విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం వయోవృద్ధులు దివ్యాంగులు, చిన్నపిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేయడంతో పాటు, అన్ని ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసిందని చెప్పారు. అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుండి అక్టోబర్ 9 ఉదయం 6 గంటల వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ సిఇ సత్యనారాయణ, తిరుమలలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాలను

# బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది








**నిర్వహణ మరియు మార్కెటింగ్ అనుసంధానాలపై అవగాహన కలిగి ఉండాలి**

**ప్రకృతి వ్యవసాయాన్ని పెంచుకోవాలి**

**ప్రభుత్వ శాఖల ద్వారా అందించే రైతు శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

మదనపల్లి, సెప్టెంబర్ 18: మనం న్యూస్ : రైతు ఉత్పత్తిదారుల సంఘాలను (ఎఫ్ పి ఓ లను) బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.

బుధవారం మదనపల్లి సిఎల్ఆర్సి భవనంలో ఏపీ మాస్ సీఈవో సిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎం-టమోటో వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ(ఏపీ మాస్) వారి 6వ వార్షికోత్సవ మహాసభలో ఎన్ఐఆర్డి మాజీ డీజీ డబ్ల్యూ.ఆర్. రెడ్డితోపాటు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం వద్దనున్న వనరుల్ని ఎవరైతే సమర్ధవంతంగా వినియోగించుకొని వాటిని వృధా చేయకుండా ఉపయోగించగలుగుతారో అలాంటి వారికి ప్రభుత్వం సహాయం అందించడానికి సిద్ధంగా ఉంది. 2047కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా ఉంచేందుకు ముఖ్యమంత్రి ఒక విజన్ తో ముందుకు వెళ్తున్నారు. ముఖ్యమంత్రి గారి సూచనతో వంద రోజుల ప్రణాళికతో అన్నమయ్య జిల్లా అభివృద్ధికి కూడా జిల్లా యంత్రాంగం ముందుకు వెళుతోంది. అన్నమయ్య జిల్లా వెనుకబడిన మరియు వర్షాభావం గల ప్రాంతం. నీటి కొరత అధికంగా ఉంటుంది. దాన్ని అధిగమించాలి. మన దగ్గర మానవ వనరులు ఉన్నాయి. చదువుకున్న యువత ఉన్నారు. వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వర్షాభావం ఉన్నప్పటికీ ఉద్యాన పంటలు కూడా పండిస్తున్నాం. టమోటాకి మదనపల్లి ప్రసిద్ధి. దేశంలో చెప్పుకోదగ్గ మార్కెట్లో ఇది ఒకటి. ఇక్కడ ఉత్పత్తిని బట్టి మన టమోటాకు రేటు నిర్ణయించబడుతుంది. అనుకూలాన్ని బట్టి అత్యధిక ధర వస్తుంది. ఒక్కొక్కసారి తక్కువ ధర వస్తుంది. ఢిల్లీలో కిలో 30, 40 రూపాయలు ఉంటే ఇక్కడ 5, 6 రూపాయలు మాత్రమే ధర ఉంటుంది. అలాంటి సమయంలో రైల్వేస్ తో ఒక ఎంవోయూ తీసుకుంటే మన ఉత్పత్తిని నేరుగా ఢిల్లీ మార్కెట్కు పంపవచ్చు. ఆ దిశగా ఎఫ్ పిఓ లు ఒక చొరువను తీసుకుంటే అందరూ అభివృద్ధి చెందవచ్చు. నిర్వహణ మరియు మార్కెటింగ్ అనుసంధానాలపై అవగాహన కలిగి ఉండాలి. ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెంచుకోవాలి. విత్తనాలు ఉత్పత్తి, వాటి లైసెన్సింగ్ విధానంలో జాగ్రత్త వహించాలి. ఎవరికి పడితే వారికి లైసెన్సులు అందితే నాణ్యమైన విత్తనాలు కాకుండా నాసిరకం విత్తనాలతో ఆరుగాలము శ్రమించే రైతు నష్టపోతాడు. వీటన్నింటిపై ఎఫ్ పి ఓ లు జాగ్రత్తగా గమనించాలి. వాతావరణ సాంద్రత, నేల స్వభావం ఇవన్నీ పరిగణలోకి తీసుకొని విత్తనాలను అభివృద్ధి చేయాలి. ఫర్టిలైజర్స్, సీడ్ లైసెన్సుల జారీలో అటు రైతులు ఇటు ఎఫ్ పి ఓ లను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ సహాయ సహకారాలను అందిపుచ్చుకోవాలి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించుకోవాలి. అలాగే విస్తీర్ణాన్ని పెంచాలి. అధిక దిగుబడులు వచ్చే పంటలు వేస్తేనే రైతులు ముందుకు వస్తారు. ఆహార శుద్ధిని లాభదాయకతను దృష్టిలో పెట్టుకొని మరింత ముందుకు వెళ్లాలి. 18వేల మంది సభ్యులు ఉన్న ఈ టమోటా వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ బాగా అభివృద్ధి చెందాలి. పంట ఉత్పత్తుల నిల్వ గోదాం కొరకు స్థలం కావాలని అడుగుతున్నారు. మీ ఉత్పత్తి నుంచి సాధించిన లాభాల నుంచి స్థలం కొనుగోలుకు ముందుకు వచ్చి నిర్ణీత రుసుం చెల్లిస్తే మార్కెట్ కంటే తక్కువకే ప్రభుత్వ స్థలం వస్తుంది. ప్రభుత్వం నూతన విధానాలను అవలంబిస్తోంది. మీరు కూడా మంచిగా కృషి చేసి ఉత్పత్తులను సాధించి, వాటిని మంచిగా గ్రేడింగ్ చేసి మంచి లాభాలకు అమ్ముకొని అభివృద్ధి చెందాలి. ఉత్పత్తిదారులు, మధ్యవర్తులకు ఉన్న వ్యత్యాసాలను గుర్తించి మన నాణ్యమైన ఉత్పత్తులను ఎక్కువ మందికి ఎలా చేర్చాలి, నష్టపోకుండా అమ్మకం ధరను ఎలా పొందాలి అన్న విషయాలపై సమిష్టిగా ఆలోచన చేయాలి. జిల్లా యంత్రాంగం తరపున వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా రైతులకు అవసరమైన శిక్షణలు ఇస్తున్నాం. దాన్ని ఏ విధంగా మరింత ముందుకు తీసుకెళ్లాలి అన్నది కూడా చర్యలు తీసుకుంటాం. మానిటరింగ్, కెపాసిటీ బిల్డింగ్ అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎఫ్ పిఓ లందరూ సమిష్టిగా విజయాలు పొందాలి. ప్రభుత్వం తరపున ఎల్లప్పుడూ జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

సమావేశంలో ఎన్ఐఆర్డి మాజీ డీజీ డబ్ల్యూ.ఆర్. రెడ్డి మాట్లాడుతూ... రైతులందరిలో ఈ సంస్థ నాది అనే మనోభావం వస్తే ఎం-టమోటా వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ ఒక కార్పొరేట్ సంస్థగా ఎదిగే అవకాశం ఉంది. పూర్తిగా ప్రభుత్వ రాయతీల కోసం కాకుండా స్వశక్తితో ఎదగడానికి కృషి చేయాలి. ఇందుకు ఎఫ్ పి ఓల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం. ఉన్నతమైన లక్ష్యాలతో కలలను సాకారం చేసుకునే దిశగా ముందుకు వెళ్లాలి. వ్యాల్యూ అడిషన్, బిజినెస్ మార్గాలపై అవగాహన పెంచుకోవాలి. వ్యవసాయ, ఉద్యానవన పశుసంవర్ధక సంస్థలు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి, ఆయా శాఖల ద్వారా అందించే ఇన్పుట్స్ను వినియోగించుకోగలగాలి. బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. ఎఫ్ పి ఓ లో భాగస్వాములైన రైతులు సంస్థ పరంగానే కాకుండా ఒకకుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు వేసుకోవాలని కోరారు.

సమావేశంలో ఏపీ మాస్ సీఈవో సిఎస్ రెడ్డి మాట్లాడుతూ... రైతు బాగుపడాలి ఆదాయం పెరగాలి. ఎఫ్ పిఓ లను ప్రభుత్వం సపోర్టు చేయగలిగితే మరింతగా అభివృద్ధి చెందుతారు. ఎఫ్ పిఓ లను బిజినెస్ సంస్థలుగా తయారు చేయడానికి ఏపీ మాస్ ద్వారా కృషి చేస్తున్నాం. ఇందుకు సభ్యులైన రైతులలో ఆలోచన అవగాహన కలిగి ఉండడం ముఖ్యం. విత్తనాలు ఎరువుల లైసెన్సుల జారీ, వ్యవసాయ మౌలిక వసతులు పెంచుకోవడం, వాతావరణ మార్పులపై మహిళా సంఘాలు, ఎఫ్ పి ఓ లు అవగాహన కలిగి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, షాప్స్, గోడౌన్స్ కేటాయింపు, రాబోయే కాలంలో ప్రైమరీ మరియు సెకండరీ ప్రాసెసింగ్ లో కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీ, వాల్యూ ఎడిషన్ పెంచడం, ఎఫ్ పిఓ లకు వినియోగదారుల సంఖ్య పెంచడం, అలాగే సాంకేతికను అందిపుచ్చుకోవడం, మార్కెటింగ్ లో బయ్యర్స్ తో కలిసి పని చేయగలగడం, క్వాలిటీ ఉత్పత్తులను పెంచుకోవడం, సంస్థ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవడం తదితర అంశాలు దృష్టి పెట్టి ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ సంబంధిత శాఖల అధికారులందరూ ఎఫ్ పి ఓ లతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకునేలా నిర్వాహక సంస్థలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడం కూడా జరుగుతోందని పేర్కొన్నారు. సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మెగా స్వరూప్ మాట్లాడుతూ... ఎఫ్ బి ఓ లకు అన్ని విధాల కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇబ్బందులు ఏవైనా వచ్చిన అధికారులు అండగా ఉంటారని తెలిపారు. సంస్థ లక్ష్యాలను అందిపుచ్చుకొని రైతులందరూ భాగస్వాములై అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. అంత ముందుగా రైతు సభ్యులు తమ అభిప్రాయాలను, సూచనలను సమావేశంలో వివరించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (ఏపీ మాస్) వారి రాయలసీమ వాటర్ ఇనిషియేటివ్ ప్రచార కరపత్రాలను సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మార్కెటింగ్, ఉపాధి హామీ, పంచాయతీరాజ్, ఏపీ మాస్ టమోటా కంపెనీ ప్రతినిధులు, సభ్యులు, ఎఫ్ పి ఓ రైతు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి

**బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 18,మనం న్యూస్: నియోజకవర్గాన్ని వంద రోజుల్లో అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. సుమారు 10 కోట్ల రూపాయలు పనులు వివిధ దశల్లో జరుగుతున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి ఆలయంలో 25వేల రాహు కేతు పూజలు జరిగేలా చేయడమే లక్ష్యమని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పేర్కొన్నారు. తన తండ్రి మానసిక పుత్రిక అయిన స్కిట్ కళాశాలను ఆరు నెలల్లో జేఎన్టీయూ విలీనం చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొలువు తీరి వందరోజులైనా సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్వగ్రామమైన ఊరందురు లో విలేకరులతో మాట్లాడుతూ గత వంద రోజుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఐదేళ్లలో చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి తన లక్ష్యాలను వివరించారు. తమ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో మున్సిపాలిటీ కి 50 లక్షలు మంజూరు చేయించి, డ్రైనేజీలు షీట్ తొలగింపు పనులు చేసి వరద ముప్పు లేకుండా చేశామన్నారు. గ్రామాల్లో తాగునీటి కొరత నివారణకు బోర్లు వేయించమన్నారు. అంధకారంలో ఉన్న గ్రామాల్లో వీధిలైట్లు వేయించామన్నారు. ప్రతి పంచాయతీలో శానిటేషన్ ప్రతినిత్యం చేస్తూ వాటి పర్యవేక్షణకు వినూతనంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశామన్నారు. శ్రీ కాళహస్తి ఆలయం లో పెను మార్పులు తెచ్చామని, నాలుగు మాడ వీధుల్లో రాజకీయ బ్యానర్లు నిషేధించామన్నారు. ఆలయ ఆదాయాన్ని వందరోజుల్లో నాలుగు కోట్లు వచ్చేలా చేసామన్నారు. రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి ఆలయంలో రాహు కేతు పూజలు 25 వేలు నుంచి 30 వేల వరకు జరిగేలా చర్యలు చేపడుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్రమాలపై విచారణకు ఈడి, ఐటి శాఖలను కోరుతున్నట్లు తెలిపారు. అవినీతి అక్రమాలు కేసులకి సంబంధించి మరో ఆరు నెలల్లో మాజీ ఎమ్మెల్యేని అరెస్టు చేస్తారన్నారు. టెంపుల్ మాస్టర్ ప్లాన్ పనులు అడ్డంకులు తొలగించి పనులు వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తిలో మట్కా బెట్టింగులు, గంజాయి వంటి అక్రమ వ్యాపారాలపై ఉక్కు పాదం మోపుతున్నామని త్వరలోనే అక్రమాలకు పాల్పడే వారినీ అరెస్టు చేస్తామన్నారు.

## వరదబాధితుల విరాళం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 18,మనం న్యూస్. శ్రీసిటీ కి చెందిన శ్రీనివాస కన్స్ట్రక్షన్ అధినేత శ్రీనివాస్ విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఒక లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ చెక్కును శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ ద్వారా శ్రీ కాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి అందజేశారు.కార్యక్రమంలో జి గోపీనాథ్ ఎం ఎం వాడ మధు గుత్తా విజయ నాయుడు నింద్ర సుధాకర్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీనివాస మంగాపురంలో నూతన "తాటి బెల్లం కాఫీ" సెంటర్ ఏర్పాటు...

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం...**

**తాటి బెల్లం ఆయుర్వేద ప్రాశస్త్యాన్ని సంతరించుకుంది...**

**పురాతన కాలం నుంచి తాటి బెల్లం టీకి ఓ ప్రత్యేకత ఉంది...**

**ఆరోగ్యాన్ని కాపాడటంలో తాటి బెల్లం ప్రధానమైనది...**





చంద్రగిరి సెప్టెంబర్ 18 మనం న్యూస్: తాటి బెల్లం ఆయుర్వేద ప్రాసస్త్యన్ని కలిగి ఉందని స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని తాటి బెల్లం టి సెంటర్ ను ప్రారంభించారు. తాటి బెల్లం టీ షాప్ నిర్వాహకులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పులివర్తి నాని శ్రీనివాస మంగాపురం చేరుకున్నారు. ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, టీ షాపు నిర్వాహకులు పులివర్తి నానికి అపూర్వ స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు. తాటి బెల్లం టీ షాపును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే తాటి బెల్లం టీ ని డబ్బులు చెల్లించి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతన కాలం నుంచి తాటి బెల్లం కు ఓ ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. ఆరోగ్యాన్ని కాపాడటంలో తాటి బెల్లం ప్రాధాన్యతను వివరించారు. ఎలాంటి రసాయనాలు తాటి బెల్లం తయారీలో ఉపయోగించరని తెలిపారు. పెద్దలు అనుసరించిన తాటి బెల్లం తో తయారు చేసిన టీ ని సేవించడం వలన కడుపులో మంట,అజీర్ణం, మలబద్ధకం వంటివి తగ్గుముఖం పడతాయన్నారు. ఇలాంటి షాపులు ప్రారంభించడం ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ఈశ్వర్ రెడ్డి, గౌస్ బాషా, ఏజి పల్లి బాల, మంగాపురం రాజ రాయల్, కూటమి పార్టీల నాయకులు, మహిళలు, యువత, పాల్గొన్నారు.

## మదనపల్లెలో గుడ్‌బుక్ తెస్తాం - మీది రెడ్‌బుక్ పాలన అయితే

# మాది 2029 లో గుడ్‌బుక్ పాలన వస్తుంది.





మదనపల్లి. సెప్టెంబర్. 18.మనం. న్యూస్ .. వైసిపి మదనపల్లె ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ గుడ్‌బుక్ థియరీ రాయచోటిలో జరిగిన అన్నమయ్య జిల్లా వైసిపి కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆకట్టుకున్న నిస్సార్ అహమ్మద్ ప్రసంగం రెడ్ బుక్ ద్వారా అరాచక పాలనకు మంత్రి నారా లోకేష్ ఆద్యుడైతే గుడ్ బుక్ ద్వారా సుపరిపాలనకు శ్రీకారం చూడతామని మదనపల్లె వైసిపి ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. రాయచోటిలో అన్నమయ్య జిల్లా వైసిపి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొని తనదైన శైలిలో ప్రసంగించి కార్యకర్తల మనసుదోచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ రెడ్ బుక్ ద్వారా అరాచక పాలనకు, దాడులు దౌర్జన్యాలకు ఊతం ఇచ్చే విధంగా భయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని వ్యాఖ్యానించారు. కానీ తాము గుడ్ బుక్ ద్వారా ఇప్పుడు వున్న కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి అధికారం వచ్చిన వెంటనే సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరైతే పారదర్శకంగా విధులు నిర్వహిస్తారో అలాంటి అధికారులను గుర్తించి వారికి తగిన విధంగా గౌరవం కల్పిస్తామని అన్నారు. మరోవైపు ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, అపరిష్కృతంగా ఉన్న సమస్యలు అధికారంలోకి వచ్చిన వెంటానే సరిదిద్దడం గుడ్ బుక్ సిద్ధాంతం అన్నారు. దీనిపై వైసిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఎంపి మిథున్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సైతం ప్రశంసలు కురిపించారు.

# ఎండిపోయిన వేరుశనగ పంటు-వాడుతున్న ఉద్యాన పంటలు



వి కోట సెప్టెంబర్ 18 మనం న్యూస్ : వి.కోట మండలం వ్యవసాయ,ఉద్యాన పంటలకు పెట్టింది పేరు.రైతులు ఆధునిక విధానాల్లో ఉద్యాన పంటలు అధిక మొత్తంలో సాగు చేస్తారు.టమోటా,బీన్స్, క్యాబేజ్,కాకర, బీర ,సొర, బంగాళదుంప, చిక్కుడు,దోస బంతి, చామంతి, పూలు తదితర వాణిజ్య పంటలు సాగు చేస్తున్నారు.ఖరీఫ్ ఆరంభంలో వరుణుడు కరుణించాడు. జూన్ నెలలో ఓ మోస్తారు వర్షాలు కురిసాయి.జూలై మొదటి వారంలో అడపాదడపా చినుకులు నేలరాలాయి.అన్నదాతల్ని సాగుకు సిద్ధం చేశాయి.వివిధ పంటలు సాగుకు రైతులు ఉపక్రమించారు.ప్రధానంగా వర్షాధార పంటగా వేరుసెనగ విస్తారంగా సాగు చేస్తారు.ప్రస్తుతం మండలంలో సుమారు 500 హెక్టార్లలో వేరుశనగ సాగు చేశారు.ప్రస్తుతం పంట బుడ్డ దశలో ఉంది.వర్షం వెనకడిగేసింది.సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు.మరో వేసవిని తలపిస్తున్నాడు.ఉక్కపోతతో రైతులను ముప్పతిప్పలు పెడుతున్నాడు.భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. బోరు బావులు బోరుమంటున్నాయి.ఉద్యాన పంటలు ఎండు ముఖం పడుతున్నాయి.పంటలు పూర్తిగా ఎండిపోయాయి.100% పెట్టుబడుల సైతం దక్కని పరిస్థితి నెలకొంది.ఉద్యాన పంటలకు సైతం ఇదే పరిస్థితి దాపురించింది.పంటలు ఎండు ముఖం పడుతున్నాయి.వేరుశెనగ పంట పూర్తిగా కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడింది.వేల,లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టిన ఉద్యాన పంటలు భానుడి ప్రతాపానికి మాడిపోతున్నాయి.మరోపక్క తెగుళ్ల బెడద ఎక్కువవుతుంది.అంత చిక్కని తెగుళ్లతో ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి.ఫలితంగా రైతులు భారీగా నష్టపోతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి పంటలు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఐక్యమత్యంతోనే పాత్రికేయులకు వృత్తిపరమైన గౌరవం లభిస్తుంది

**ఎపిజెఎఫ్ రాష్ట్ర నాయకులు హరిబాబు నాయుడు, ఉమ్మడి జిల్లా ఎపిజెఎఫ్ అధ్యక్షులు అమ్మిరెడ్డి**

మదనపల్లె టౌన్: సెప్టెంబర్. 18మనం న్యూస్ : ఐక్యమత్యంతోనే పాత్రికేయులకు వృత్తిపరమైన గౌరవం లభిస్తుందని, సమాజ సేవలో పాత్రికేయుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎపిజెఎఫ్ రాష్ట్ర నాయకులు హరిబాబు నాయుడు, ఉమ్మడి జిల్లా ఎపిజెఎఫ్ అధ్యక్షులు అమ్మిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మార్పురి వీధిలో ఓ ప్రైవేట్ భవనంలో జరిగిన ఎపిజెఎఫ్ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎపిజెఎఫ్ రాష్ట్ర నాయకులు హరిబాబు నాయుడు, జిల్లా అధ్యక్షులు అప్పిరెడ్డి, ఉపాధ్యక్షులు విశ్వనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్తంగా వారు మాట్లాడుతూ సేవ, విలువలతో కూడిన జర్నలిస్టు సంఘాలలో ఎపిజెఎఫ్ ముందుంటుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎపిజెఎఫ్ చక్కని వేదికగా నిలుస్తుందని, పరిష్కారం కాని సమస్యలకు ఎపిజెఎఫ్ పరిష్కారం చూపిస్తుందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎపిజెఎఫ్ బలోపేతం చేయడానికి దృష్టి సారించాలన్నారు. స్థానిక ఎపిజెఎఫ్ పాత్రికేయ బృందం ఎల్లప్పుడూ ఏకతాటిపైకి వచ్చి సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సభ్యత్వ నమోదుకు ఎపిజెఎఫ్ ఎప్పుడూ ఏలాంటి రుసుము స్వీకరించదని, స్నేహ భావంతో కలసి పని చేసి తోటి ప్రాత్రికేయులకు అండగా నిలవడమే ముఖ్య ఉద్దేశమన్నారు. స్థానిక పలు పాత్రికేయుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నక్కింటి మోహన్(మహాన్యూస్), సీనియర్ పాత్రికేయులు విశ్వనాథరాజు, నానబాల కుమార్ (ప్రజాసాక్షి/ఎన్.యస్.ఎన్. తెలుగు), రవీంద్ర(కురుక్షేత్రం), యుగంధర్ (హ్యాన్స్ ఇండియా), లక్ష్మీపతి(10 టీవీ), శ్రీనివా సులు(సూర్య), ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి(తరణం), రామశేషు(నేటి మనదేశం), ఆశోక్, మధు(ఉదయం), మైసూర్ శ్రీనివాస యాదవ్(రాజ్ న్యూస్), బాలు(వేటూ),సుధాకర్ (డిస్ట్రిక్ న్యూస్), ఆనంద్ కుమార్(ఐ9 న్యూస్), కరాటే సురేష్(మై న్యూస్ ), రామకృష్ణ(ప్రతినిత్యం), మణి(ఎన్ 95) , కురబలకోట రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.






# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం




మదనపల్లె సెప్టెంబర్. 18.మనం న్యూస్: ఉత్తమ ప్రతిభ కనబరిచిన కురబ సామాజిక వర్గ విద్యార్థులకు సన్మానం చేయనున్నట్లు కురుబ సంఘ సామాజిక సేవా సొసైటీ నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు ఆర్కే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మర్రిపాటి రమేష్ లు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేయడం జరుగుతుందన్నారు. 10వ తరగతిలో 500 పైబడి, ఇంటర్లో 900 పై బడి మార్కులు సాధించిన విద్యార్థులు, జేఈఈ, మెయిన్స్, నీట్ ఇతరత్రా పోటీ పరీక్షల్లో సీటు సంపాదించిన వారు తమ వివరాలను సొసైటీకి తెలియజేయాలన్నారు. దరఖాస్తు ఫారమ్ కావాల్సిన వారు జనరల్ సెక్రెటరీ మర్రిపాటి రమేష్ (9494742225) సంప్రదించాలని తెలిపారు. దసరా సెలవుల్లో వేదికను నిర్ణయిస్తామని, ఆ వేదికలో విద్యార్థులను గౌరవించి, సన్మానంతో పాటు బహుమతి ప్రధానం చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని కురబ సామాజిక వర్గ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కురువ సంఘ నాయకులు బత్తిని రెడ్డప్ప, బండి రెడ్డప్ప, డి నరసింహులు, రెడ్డి కుమార్, ఆంజనేయులు, బాలకృష్ణ, గుడే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో ఘనంగా మాదిరి బ్రహ్మోత్సవ గరుడసేవ





తిరుమల,18సెప్టెంబర్,మనం న్యూస్: ఈ ఏడాది అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం పౌర్ణమి సందర్భంగా టీటీడీ మాదిరి గరుడ సేవను నిర్వహించింది. సాధారణంగా ప్రతి ఏడాదీ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను సమీక్షించుకునేందులో భాగంగా టీటీడీ ఈ మాదిరి బ్రహ్మోత్సవ గరుడసేవను నిర్వహించడం ఆనవాయితీ. రాత్రి 7 నుండి 9 గంటల నడుమ జరిగిన ఈ గరుడ సేవలో టీటీడీ ఈవో శ్యామల రావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మరియు సి వి ఎస్ ఓ శ్రీధర్ లతో కలిసి నాలుగు మాడవీధుల్లో భద్రత, తాగునీరు పంపిణీ, అన్నప్రసాద వితరణ, శ్రీవారి సేవకుల సేవలు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, ఇతర ఇంజినీరింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.కాగా శ్రీవారి గరుడ వాహనం ముందు గజరాజులు ఠీవిగా నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి ఆలయ డిప్యూటీవో లోకనాథం,ఈ ఈ సుబ్రహ్మణ్యం,వీజీవోలు సురేంద్ర,రామ్ కుమార్ ఇతర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం

చౌడేపల్లి సెప్టెంబర్ 18 మనం న్యూస్: విజయవాడ వరద బాధితులకు మండలంలోని లద్దిగం కు చెందిన అంబేద్కర్ సేవాసమితి సభ్యులు ఆర్థిక సాయం చేశారు సేవా సమితి సభ్యులు మునస్వామి మనోజ్ మనీ తదితరులు తాసిల్దార్ కార్యాలయంలో డిటి మాధవికి రూ 10 వేల చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో లద్ధగంకు చెందిన అంబేద్కర్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన పాతాళ గంగ

**తీరిన రాజనాల బండ దాహార్తి**



చౌడేపల్లి సెప్టెంబర్ 18 మనం న్యూస్: సత్య ప్రమాణాలకు పేరు పొందిన రాజనాల బండ వద్ద టీటీడీ ఆధ్వర్యంలో బోరు వేశారు బోరులో నీరు సమృద్ధిగా రావడంతో స్థానికులు ఆనందోత్సవంలో మునిగిపోయారు రాజనాల బండ పై గత దశాబ్దాల కాలంగా మంచినీటి సమస్య నెలకొని ఉంది ప్రస్తుతం వేసిన బోరులో నీరు సమృద్ధిగా రావడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే ఆలయంలో శుద్ధ జల యంత్రాలను అమర్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి పూర్తయితే భక్తులకు శుద్ధ జలాన్ని అందించడానికి వీలుగా ఉంటుందని టిటిడి అధికారులు తెలిపారు ఏదేమైనప్పటికీ మీరు సమృద్ధిగా పడటంతో రాజనాల బండ దాహార్తి తీరిందని భక్తులంటున్నారు.

## పర్యావరణ కాలుష్యాన్ని. కాపాడడానికి చెట్లు నాటండి



గుడిపాల. సెప్టెంబర్ 18 మనం న్యూస్ చెట్లు నాటడం వాటికి పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాలుష్య కోరల నుండి కాపాడుకోవచ్చని ఎంపీడీవో ఉపేంద్ర అన్నారు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని 189 కొత్తపల్లి సచివాలయం వద్ద చెట్లను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా తన ఇంటి వద్ద గాని పరిసర ప్రాంతాలలో గాని చెట్లను నాటి వాటిని సక్రమంగా పెంచాలని కొంత మేరకు కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### స్వత్ఛతా హీ సేవ కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎం.పీ.డీవో

స్వత్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు గుడిపాల మండలము లోని 189 కొత్తపల్లి గ్రామ పంచాయితీ లో సచివాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు, స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతాహి సేవ ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాలు జరగనున్నాయని స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు, మెరుగైన పారశుధ్య నిర్వహణతో నే స్వచ్ఛ గ్రామాలు రూపు దిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదాలతో దీన్ని చేపడుతున్నారు, మహాత్ముని జయంతి వేడుకలు సందర్భంగా ప్రతి పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివాస్ ను చేపడుతున్నారు, ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు, ఈ కార్యక్రమమునకు ఎంపిడిఓ, గ్రామ సర్పంచ్, మండల కొ-ఆర్డినేటర్ మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన కార్యక్రమం

**నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం**





కుప్పం సెప్టెంబర్ 18 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి నూతన బస్సు సర్వీసులను టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం ప్రారంభించారు. బుధవారం స్థానిక కుప్పం ఆర్టిసి డిపోలో కుప్పం-తిరుపతి నూతన బస్సు సర్వీసులను పూజా కార్యక్రమాన్ని నిర్వహించన నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.. ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పిఎస్ మునిరత్నం తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థిని ,విద్యార్థులు నా బిడ్డలతో సమానం తప్పు చేయలేదు ఇరికించారు....! ఓ ఉపాధ్యాయుడు

రేణిగుంట సెప్టెంబర్18: గత రెండు రోజులుగా ఉపాధ్యాయుడు విద్యార్థులను పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ ,దిగు స్థాయి అధికారులను విచారణకు ఆదేశించారు. వివరాల్లోకి వెళితే

రేణిగుంట మండలం ఆర్ మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని. డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాలాజీ, ఎంఈఓ ఇందిరా దేవి విద్యార్థినులను విచారించారు. సమగ్రమైన విచారణ జరిపి నిజ నిర్ధారణ చేస్తామన్నారు.

ఈ విషయమై ఉపాధ్యాయుడు మాట్లాడుతూ తాను ఎవరితోనూ అసభ్యంగా ప్రవర్తించలేదని అన్నారు. తన సర్వీసులో ఇంతవరకు ఎలాంటి రిమార్కులు లేవు. కొంతమంది తనపై పని కట్టుకొని కావాలని బురద చల్లడం ఎలాంటి విచారణకైనా తాను సిద్ధం అని తెలిపారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సరికాదు: వెంకటాద్రి యాదవ్

రేణిగుంట సెప్టెంబర్ 18: అత్యంత పెద్ద విలేకరుల సమావేశమైన అమెరికాలో రాహుల్ గాంధీ దిగజారుడు వ్యాఖ్యలకు దేశ ప్రజలంతా తీవ్ర వ్యతిరేకం వ్యక్తం చేస్తున్నారు ముఖ్యంగా రాహుల్ గాంధీ చైనా భారత్ భూభాగాన్ని ఆక్రమించిందనేది పచ్చి అబద్ధం నిరాధారమైన ఆరోపణ అలాగే ఎప్పుడు ఆక్రమణకు గురైంది 1962లో చైనా భారత దేశ భూభాగ్యన ఆక్రమించింది ఆ సమయంలో ఎవరు ప్రధానమంత్రిగా ఉన్నారు ఏ పార్టీ అధికారంలో ఉండేదని రాహుల్ గాంధీ ఒకసారి గమనించాలి అలాగే కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించాలంటే దేశం లోపల విమర్శిస్తే దేశ గౌరవం నిలబడుతుంది విదేశాలకు వెళ్లి భారతదేశ ప్రతిష్టను బజార్ను పెడుతున్నారు ఇది మీకు తగునా రాహుల్ గాంధీ అని వెంకటాద్రి యాదవ్ వ్యాఖ్యానించారు భారతదేశ ప్రతిష్టను అంతర్జాతీయ వేదికల మీద బజారుచడానికి రాహుల్ గాంధీ పని కట్టుకుని తిరుగుతున్నాడు యావత్ భారత దేశ సమాజం గమనొస్తుంది రాహుల్ గాంధీ అమెరికా లోని వాషింగ్టన్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన మాటలు అన్నిటిని రాహుల్ గాంధీ మాట్లాడాలనుకుంటే భారత దేశంలో అనేక ప్రెస్క్లబ్ లు ఉన్నాయి. ఇక్కడ మాట్లాడొచ్చు దేశ ప్రతిష్టను విదేశాల్లో పోయి తాకట్టు పెట్టడం కన్నా మన మనదేశంలో నువ్వు రాజకీయ విమర్శలు గాని ఏమైనా చేసుకోవడానికి స్వేచ్ఛ ఉంది ఇప్పుడు ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం మరొకసారి మీరు ఈ వ్యాఖ్యలు చేస్తే ఇప్పుడైనా వాయునాడు ఎంపీగా గెలిచారు ఆ తర్వాత డిపాజిట్ లేకుండా పోతుంది ఆంధ్రప్రదేశ్ లో పట్టిన గతే ఇండియాలో కూడా కాంగ్రెస్ పార్టీ పడుతుందని తీవ్రంగా హెచ్చరించారు

## వరద బాధితుల ఆర్థిక సహాయం చేసిన కార్యక్రమం



కుప్పం సెప్టెంబర్ 18 మనం న్యూస్ విజయవాడ వరద బాధితుల కోసం బుదవారం అస్టర్ హాస్పిటల్ తరుపున హాస్పిటల్ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా నరేష్ అడ్వైజర్ కు లక్ష యాభైవేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్,సతీష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పౌర్ణమి వేళ లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమామహేశ్వర వ్రతం



వరదయ్యపాలెం, సెప్టెంబర్ 18, మనం న్యూస్, వరదయ్యపాలెం మండలం, గోవర్ధనపురం నందు లోకా ఫౌండేషన్ కార్యాలయం నందు ఉమా మహేశ్వర వ్రతం ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక విభాగం ఆధ్వర్యంలో బుధవారం, భాద్రాపద మాసం, పౌర్ణమి, ఉమామహేశ్వర వ్రత పుణ్యదినమును పురస్కరించుకొని వరదయ్యపాలెం, గోవర్ధనపురం లోని లోకా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో మృత్యుంజయ సహస్రనామ అష్టోతర పూజ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారం. వంవశేదేవుని దివ్యానుగ్రహానికి,పాప కర్మలనుండి విముక్తులుకాగలరని, ఆయు ఆరోగ్య సంపాదలతో విలసిల్లగలరని అధ్యాత్మిక కో ఆర్డినేటర్ బొప్పన రమేష్ అన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. పురోహితులు బొప్పన మోహన్,శ్రీనివాసులు, సహయకులు సురేష్,గ్రామస్తులు బొప్పన మోహన మురళీ,బొప్పన చెంగల్రాయులు,సునీల్ జి,అరుణ్ జి,దిలీప్,గుత్తి త్యాగరాజు, ఆడిపూడి సుదర్శన్ రెడ్డి, సామ్రాట్,తదితరులు పాల్గొన్నారు.

## వై సి పి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ గా చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఇతర జిల్లా ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని బుధవారం నియమించారు. గత సంవత్సరం నుంచి చంద్ర శేఖర్ రెడ్డి కి ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే.ప్రధానంగా ఎమ్మెల్సీ బాధ్యతలతో పాటు వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకు నిగా నెల్లూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా, నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకునిగాప్రభుత్వ ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా ప్రస్తుతం నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జీ గా ఇలా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీద ఉన్న అపార నమ్మకంతో జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగిస్తున్నప్పటికీ పార్టీ అవసరాల దృష్ట్యా అన్నింటినీ ఓర్పుగా చంద్ర శేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. పార్టీ కష్ట కాలం లో ఉన్నప్పుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి అండగా నిలబడి పని చేస్తున్న చంద్ర శేఖర్ రెడ్డిని అందరూ అభినందించడం విశేషం.

## నెల్లూరు పార్లమెంట్ ఇన్చార్జ్ గా ఆదాల



నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం అధికారికంగా నియమించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం అనంతరం నియామకాన్ని ప్రకటించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గా మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించడం పట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదాల అభిమానులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు ఎంపీ నియోజకవర్గం ఇన్చార్జ్ గా తనకు బాధ్యతలు అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాన్ని, జిల్లాలో వైసీపీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# విజయవాడ తదితర ప్రాంతాలు వరదలతో రూ. 84,50,193 విలువగల సాయం

**రాష్ట్రంలోని విజయవాడ తదితర ప్రాంతాలు వరదలతో నష్టపోయిన బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆపన్న హస్తం కు తోడుగా మేము సైతం అని వరద బాధితుల సహాయార్థం తిరుపతి జిల్లా యంత్రాంగం**

**వరద బాధితుల సహాయార్థం ముందుగా జిల్లాలో తన నెల జీతంలో సగభాగం విరాళంగా ప్రకటించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ స్ఫూర్తితో వరద బాధితులకు పలువురి విరాళాలు**

**వరదబాధితుల సహాయార్థం జిల్లా యంత్రాంగం తరపున రూ.57,48,408 మెగా చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతిటౌన్, సెప్టెంబర్18: రాష్ట్రంలో ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలు, విజయవాడ తదితర ప్రాంతాలు వరదలతో అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేసి అందించిన ఆపన్న హస్తం కు తోడుగా మేము సైతం అని తిరుపతి జిల్లా యంత్రాంగం నుండి వరద బాధితులకు పలు విధాలుగా సాయం అందించడానికి చర్యలు తీసుకున్నామని, పలువురు దాతల నుండి అందిన విరాళాల మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 57,48,408 లను జమ చేయనున్న నేపథ్యంలో మెగా చెక్కును జెసి శుభం బన్సల్ తో కలిసి మీడియా సమక్షంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ విడుదల చేశారు.

బుధవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రెండు వారాల క్రితం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, విజయవాడ నందు భారీ వర్షాల కారణంగా వరదల వలన పలు ప్రాంతాలు నీట మునిగి నష్టపోయిన బాధితులను ఆదుకొనుటకు అవిశ్రాంతంగా సుమారు10 రోజుల పైగా మన గౌరవ ముఖ్యమంత్రి కృషిచేసి అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆపన్న హస్తం అందించారని, దానికి తోడుగా మేము సైతం అని తిరుపతి జిల్లా నుండి వరద బాధితులకు పలు విధాలుగా సాయం అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. తాను జిల్లాలో మొట్ట మొదటగా తన నెల జీతంలో సగభాగం విరాళంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందచేశానని, దాతలు ముందుకు వచ్చి వరద బాధితులకు అండగా నిలవాలని తాను ఇచ్చిన పిలుపు మేరకు దాని స్ఫూర్తితో జిల్లాలోని ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, పారిశ్రామిక వేత్తలు, విద్యాసంస్థలు, విశ్రాంత ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులు పలువురు స్వచ్ఛందంగా వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు సుమారు రూ. 84,50,193 లను ఇప్పటి వరకు అందచేశారని తెలిపారు. అందులో ఇప్పటికే జిల్లా యంత్రాంగం దాతల నుండి అందిన విరాళాలలో సుమారు రూ.24,30,500 ల విలువైన వాటర్ బాటిల్స్, పాల టెట్రా ప్యాకెట్లు, బిస్కట్ ప్యాకెట్లు,అగ్గి పెట్టెలు, కొవ్వొత్తులు బ్రాండెడ్ వస్తువులను వరద బాధితుల సహాయార్థం విజయవాడకి పంపడం జరిగిందనీ తెలిపారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎవరికి తోచిన విధంగా వారు దాతలు వరద బాధితులకు భోజన సహాయము, వస్తురూపేనా సాయం అందిస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయనిధికి డబ్బు సహాయం అందిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో తిరుపతి చిత్తూరు నారాయణ విద్యాసంస్థల పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు రూ. 27,01,760 లను విరాళంగా అందజేయడం జరిగిందని, అకార్డ్, సాకేత్, ఎడిఫై తదితర విద్యా సంస్థలు, విద్యార్థులు, పంచాయతీరాజ్, విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, విశ్రాంత ఉద్యోగులు పలువురు అధికారులు, పలు పరిశ్రమలు శ్రీ సిటీ, శ్రీకాళహస్తి ఎలక్ట్రో స్టీల్ కంపెనీ, అపోలో టైర్స్ తదితరులు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందజేశారని, దాతలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని కలెక్టర్ అన్నారు. అలాగే తిరుపతి జిల్లా నుండి పలు శాఖల విభాగాల ద్వారా రెవెన్యూ, మునిసిపాలిటీ, పంచాయితీ తదితర శాఖల నుండి పలువురు అధికారులు, సిబ్బంది విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలలో, ఎన్యుమరేషన్ నందు భాగస్వాములయ్యారు అని తెలిపారు. అనంతరం తిరుపతి జిల్లా యంత్రాంగం నుండి వరద బాధితుల సహాయార్థం పలువురు దాతల నుండి అందిన విరాళాల ద్వారా వస్తూ రూపేణ అందించినది కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధికి నేడు రూ. 57,48,408 లను జమ చేయు నిమిత్తం మెగా చెక్కును జెసి తో కలిసి కలెక్టర్ విడుదల చేశారు. మన వంతు సాయంగా ఈ ప్రకృతి విపత్తు బాధితుల సహాయార్థం జిల్లా లోని దాతలు ఎవరైనా వారికి తోచిన సాయం కింద తెలిపిన అకౌంట్ కు ట్రాన్స్ఫర్ లేదా చెక్కు ద్వారా వారి పూర్తి వివరాలు తెలుపుతూ స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని ఇందులో ఎలాంటి నిర్బంధం లేదని సదరు విరాళాలను గౌ. ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయడం జరుగుతుందనీ కలెక్టర్ తెలిపారు.




## ముఖ్యమంత్రి సహాయ నిధికి నారాయణ విద్యార్థుల భూరి విరాళం


తిరుపతిటౌన్,18సెప్టెంబర్,మనం న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా నారాయణ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇరవై ఏడు లక్షల ఒక వెయ్యి ఏడు వందల అరవై రూపాయల భారీ విరాళాన్ని డి.జి.యం కొండలరావు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథంతో కష్టంలో ఉన్న వారిని ఆదుకోవాలనే సంకల్పంతో తమ తల్లిదండ్రుల వద్ద నుండే కాక, ఇతరుల నుండి కూడా చందాలు సేకరించి, ఇంత పెద్ద మొత్తాన్ని విరాళంగా ఇవ్వడం చాలా గొప్ప విషయమని పేర్కొంటూ విద్యార్థులను, వారిలో స్ఫూర్తి కలిగించిన అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డీన్లు, ఏ.జీ.యంలు ప్రిన్సిపాల్స్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవ పోటీల నిర్వహణ

అభయారణ్యం వాటి పై వాటిపై ఒక నిమిషం నిడివి గల వీడియో, 15 - 30 సెకండ్ల రీల్ సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. కేటగిరి 2 లో అత్యుత్తమ వీడియో లేదా రీల్స్ సమర్పించిన వారికి మొదటి బహుమతిగా రూ. 1,00,000/-, రెండవ బహుమతి గా రూ. 50,000/-, మూడవ బహుమతి గా రూ. 25,000/- అందివ్వడం జరుగుతుందని తెలిపారు.

పోటీలో తీసిన రీల్స్ మరియు వీడియోలను వస్జూఘుజూసఎ.అఅ లేదా ఎశిశ్రీశ్రీవఘశితీ-అతీబజూఘఅఘుజూ.స్త్రశీజ.అఅ ఈమెయిల్ ద్వారా పంపాలని తెలిపారు. చివరగా పోటీలో పాల్గొను అభ్యర్థులు వారు తీసిన వీడియోలు , రీల్స్ ను 24.09.2024 వ తేది లోపు పై తెలిపిన ఈ మెయిల్ లకు పంపగలరని తెలిపారు. ఇతర వివరములకు అతీబ-జూఘఅ.ఘజూ.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ను సంప్రదించగలరని, ప్రాంతీయ పర్యాటక కార్యాలయం తిరుపతి జిల్లా పర్యాటక అధికారి వారి నం : 6309942027, ఇతర నెంబర్లు 9848823086,9705933311 ను సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పర్యాటక శాఖ అధికారి రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా చీమనపల్లిలో గంగమ్మ ఆలయ కుంభాభిషేకం

శాంతిపురం మండలం సెప్టెంబర్ 18 మనం న్యూస్ : మండల పరిధిలోని చీమనపల్లి వద్ద నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవస్థాన కుంభాభిషేకాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గంలోని పలువురు ముఖ్య టిడిపి నేతలు నాయకులు ఆలయ కుంభాభిషేకం లో పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు బాధ్యులు పి ఎస్ మునిరత్నం, చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, సత్యేంద్ర శేఖర్, గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, చెక్కునథం మణి, కర్లగట్ట టిడిపి పార్టీ ప్రెసిడెంట్ గిరిధర్ మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన నిలబడేది మజ్దూర్ యూనియన్ ఒక్కటే




రేణిగుంట సెప్టెంబర్ 18,2024 :రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలోని బ్రాంచ్ మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో బుధవారం శంకర్రావు మూడవ దఫా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే ఉద్యోగులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోనే రైల్వే శాఖ నందు అతిపెద్ద యూనియన్ గా కార్మికుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు మజ్దూర్ యూనియన్ ను అభివర్ణించారు. కార్మికుల హక్కుల కోసం ఎల్లప్పుడూ పోరాడుతున్నదన్నారురైల్వే కార్మికులు ఉద్యోగుల సంక్షేమానికి మద్దూర్ యూనియన్ చేస్తున్న సేవలు మరువలేనివని, ఎన్నికలు మజ్దూర్ యూనియన్ కు కొత్త కాదని సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్రావు అన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ కార్యదర్శి విజయ్ కుమార్, అధ్యక్షులు సుదర్శన్ రాజు, జనరల్ బ్రాంచ్ కార్యదర్శి సురేష్ కుమార్, చైర్మన్ నరేష్, కోశాధికారి ఏ ఆర్ సిన్హా, ఎల్ ఆర్ ఎస్ బ్రాంచ్ ఏడిఎస్ భాష, కార్యదర్శి శ్రీనివాసులు, చైర్మన్ బాబు, పెద్ద సంఖ్యలో ఆఫీస్ బేరర్లు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొని శంకర్రావును ఘనంగా సత్కరించారు.

# ప్రజాభిమానం పొందేలా వ్యాపారాలు చేయండి

**పలు కార్యక్రమాల్లో పాల్గొనీ నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచన**





కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 18: సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో పనిచేసి లేదా వ్యాపారాలు చెసి ప్రజలకు అనుకూలమైన రీతిలో వ్యాపారం చేస్తూ అభివృద్ధి చెందాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పలు వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణంలోని సత్యనారాయణ స్వామి గుడి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ హబ్ ను ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. వినియోగదారుల ఆధరాభిమానాలు చుర గొనాలని షాప్ యజమానులను లకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం పట్టణంలోని ఏబీయం కాంపౌండ్ జమున కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వగృహ ఫ్రూట్స్ షాప్ ను ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అలాగే పి ఏ బి సి డైరెక్టర్, రెవరెండ్ జిడిడి దివాకర్ లు కలిసి ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పట్టణంలోని బిపిఎస్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాప్ ను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఆశీర్వదిస్తూ వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని దివించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పట్టణంలోని పలువురు ఎన్డీఏ కూటమి నేతలు ఉన్నారు.

# గురుకుల పాఠశాలకు అవసరమైన నిధులు కోసం కృషి చేస్తా

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్: గురుకుల పాఠశాల పూర్తిస్థాయిలో పూర్తి కావాలంటే మరో 10 కోట్లు నిధులు అవసరమని దానికి కూడా నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా 254 మంది బిడ్డలకు బెడ్స్ కోసం నా స్నేహితుడు సమాధి సతీష్ కుమార్ యాదవ్ తనవంతుగా లక్ష రూపాయలు ఇచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా అన్నా రు.కనీసపాటి సౌకర్యాలకు నేను కూడా నా వంతుగా లక్ష రూపాయలు ఇస్తున్నా అని ,అలాగే 19వ డివిజన్ కార్పొరేటర్ నూకరాజు జ్యోతి ప్రియ, 19వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తనవంతుగా 20 ఫ్యాన్లను అందిస్తున్నారు అని అన్నారు.స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బత్తల కృష్ణ 30 ఫ్యాన్లను అందిస్తున్నారని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్కచెరువుపాడు లో ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు బుధవారం సందర్శించారు.

2014 నుంచి 2019 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , ఆ నాటి మంత్రి పొంగూరు నారాయణ , ఆ నాటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక మంచి ఆలోచన చేసి ఈ ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలకోసం 15 కోట్లు నిధులు మంజూరు చేసారని దాదాపు 80శాతం పనులు కూడా పూర్తయ్యాయి అని ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు.

2019 నుంచి 2024 దాకా ఈ ఐదేళ్ల వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదని ఆ నాడు నేను శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని అభ్యర్ధించనని జగన్ మోహన్ రెడ్డి సంతకం పెట్టినా ఆ సంతకం కాయితాలకే పరిమితం అయ్యింది తప్ప ఎక్కడాకుడా నిధులు రాలేదని అన్నా రు. నాడు నారా లోకేష్ ప్రజాగళం పాదయాత్రకు వస్తే బహిరంగంగా చెప్పినమాట తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లో తాత్కాలిక పనులు పూర్తి చేసి ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల పిల్లలు ఆటో నగర్ షెడ్లలో ఇబ్బందులు పడకుండా ఇక్కడికి మారుస్తామని మాట చెప్పారని ,చెప్పినమాటకు కట్టుబడి నారా లోకేష్ 254 మంది పిల్లలను కొత్త భవనంలోని మార్చారు అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో 30, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆనంద్**



నెల్లూరు, మనం న్యూస్: దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి, పునరావాస కల్పన, సాధికారత సమ్మిళిత ప్రాంతీయ కేంద్రాన్ని (సిఆర్‌సి సెంటర్) దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకుని మానసికంగా ధృఢంగా తయారుకావాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం వెంకటాచలం సమీపంలోని అనుపల్లిపాడు గ్రామంలో గల సిఆర్‌సి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. కేంద్రంలో దివ్యాంగులు తమ నైపుణ్యాలతో తయారు చేసిన వివిధ వస్తువులను కలెక్టర్ పరిశీలించారు. ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు శిక్షణ, టైలరింగ్ మొదలైన వృత్తి నైపుణ్యాలను స్వయంగా పరిశీలించి దివ్యాంగులతో మమేకమయ్యారు. ఎప్పటి నుంచి కేంద్రానికి వస్తున్నారు? బాగా నేర్చుకుంటున్నారా... అంటూ వారితో మాట్లాడారు. వికలాంగులకు అందిస్తున్న వివిధ పరికరాల గదిని పరిశీలించారు. వర్చువల్ రియాలిటీ గది, స్పీచ్ థెరపీ, ఆడియోలజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ కేంద్రం, ఫిజియోథెరపీ, హైడ్రాలజీ తదితర శిక్షణ కేంద్రాలను సందర్శించగా, ఆయా కేంద్రాల పనితీరును ఇన్‌చార్జి డైరెక్టర్ జి.రామాంజులు కలెక్టర్‌కు క్షుణ్ణంగా వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యాధునిక వసతులతో వికలాంగుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉన్న ఈ కేంద్రాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో వికలాంగుల పింఛన్ పొందుతున్న వారిని గుర్తించడం, మండలాలవారీగా అవగాహన సదస్సులు నిర్వహించి దివ్యాంగులను ఎంపిక చేసి ఈ కేంద్రంలో వారికి వివిధ వృత్తి నైపుణ్య కోర్సులను నేర్పించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. వృత్తి నైపుణ్యంతో పాటు వికలాంగుల మానసిక స్థితి మెరుగుపడేందుకు ఈ కేంద్రంలో అనేకరకాల శిక్షణలు ఇస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగులైన తమ పిల్లల మానసిక స్థితి, వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు తల్లిదండ్రులు ముందుకొచ్చి ఈ కేంద్రానికి తమ చిన్నారులను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు నేరుగా అనుపల్లిపాడులోని సిఆర్‌సి కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కేంద్రానికి బస్సు సౌకర్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. కలెక్టర్ వెంట తహశీల్దారు శ్రీనివాసులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి వినయ్‌కుమార్, కేంద్రం ఇన్‌చార్జి డైరెక్టర్ జి.రామాంజులు, శిక్షకులు దేవీప్రియ, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిర్వహణకు చర్యలు తీసుకోండి

**కమిషనర్ సూర్యతేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): నగర వ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ అంశంపై కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మౌలిక వసతులపై తీసుకోవాల్సిన చర్యలను నివేదించాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతాలు, ఎక్కువగా ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాలను గుర్తించి వివరాలు తెలపాలని సూచించారు. జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ నిర్వహణ, ప్రధాన మార్గాలు, కూడళ్ళలో లైటింగ్ మెరుగుదల అంశాలపై చర్చించారు. వాహన చోదకులకు హెల్మెట్, సీట్ బెల్ట్ ఆవశ్యకతను తెలిపేలా అవగాహన కల్పించాలని కోరారు. నగర వ్యాప్తంగా సిసి టివి కెమెరాల ఏర్పాటును పెంచి, పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, 4 వ నగర సి.ఐ రోశయ్య, సౌత్ ట్రాఫిక్ సి.ఐ వెంకటేశ్వర్లు, నార్త్ ట్రాఫిక్ సి.ఐ రామ కృష్ణ పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ నాయకులతో వైఎస్ జగన్



నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): తాడేపల్లి లో ని వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీ నేతలతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో లో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,ఆదాల ప్రభాకర్ రెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరగ మురళి, వైఎస్సార్ సీపీ నగర, వెంకటగిరి ఇన్చార్జి లు ఖలీల్ అహ్మద్, నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు కిలివేటి సంజీవయ్య, మేకపాటి విక్రం రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మధుసూదన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణలో సిఐ పనితీరు పట్ల ప్రశంసలు



నాయుడుపేట, సెప్టెంబర్ 18, మనం న్యూస్ : తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారంకై సిఐ బాబి పనితీరు పట్ల ప్రజలు ప్రశంసిస్తున్నారు. పట్టణంలో దర్గా కూడలి ప్రాంతం నుంచి గాంధీ మందిరం వరకు నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఈ క్రమంలో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు క్రమ పద్ధతిలో ప్రయాణం చేయకపోవడం వల్ల గతంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండేది. సిఐ గా బాధ్యతలు చేపట్టిన బాబి మొదటిగా ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో వాహనాల రద్దీ సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రణాళిక బద్ధంగా వాహనాలు రాకపోకలు కొనసాగేటట్లు చర్యలు తీసుకున్నారు. తద్వారా పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య కొంతమేర తగ్గినట్లేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో సిఐ తీసుకున్న నిర్ణయం పట్ల పట్టణ ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ క్రమంలో దర్గా కూడలి ప్రాంతంలో ఓ కానిస్టేబుల్ ని నియమిస్తే ఆ ప్రాంతంలో కూడా ట్రాఫిక్ సమస్య తీరుతుందని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ గతంలో పని చేసిన పోలీస్ అధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో విఫలమయ్యారనే చర్చ పట్టణ ప్రజల్లో జరుగుతుంది. ఎట్టకేలకు సిఐ బాబి చొరవతో పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య తీరడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నమేడులో పౌష్టికాహార మాసోత్సవాలు





నాయుడుపేట, సెప్టెంబర్ 18, మనం న్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం అన్నమేడు గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తద్వారా బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తితో పాటు మంచి శక్తి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర రెడ్డి నీ అభినందించిన జగనన్న



కావలి, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి నివాసం నందు కావలి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జగన్ ని కలిసిన కావలి పట్టణ వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి నెల్లూరు వెంకటేష్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ముఖ్యంత్రి మన్ననలు పొందారు.

## మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా చేపట్టండి

**కమిషనర్ సూర్యతేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 20 వ డివిజన్ కావేరి నగర్ హనుమాన్ జంక్షన్ ప్రాంతంతో పాటు 13 వ డివిజన్ జగదీష్ నగర్ మున్సిపల్ పార్కు ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ హాజరై "ఏక్ పేడ్ మాకే నామ్" అనే అంశంపై రూపొందించిన అవగాహనా కార్యక్రమం విశిష్టతను, నగర వ్యాప్తంగా మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించి తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని, హరిత విప్లవంలో భాగం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్ మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ ఎస్ ఇ సంపత్ కుమార్,ఈఈ సంజయ్, డిఇ సురేష్ బాబు, ఎఇ చాణక్య, హార్టికల్చర్ ఎడి ప్రదీప్ కుమార్, హెల్త్ ఆఫీసర్ చైతన్య, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలను నగర పాలక సంస్థ దృష్టికి తెండి

**కమిషనర్ సూర్యతేజ**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని నగరపాలక సంస్థ కు సంబంధించిన పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర స్థానిక సమస్యలను కార్పొరేషన్ కార్యాలయం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని పై సమస్యల కొరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు ప్రత్యేక విభాగమును ఎర్పాటు చేసియున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777 , 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు సమస్యలను తెలియజేయాలని కోరారు. అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

## నాయకులకు జగనన్న అండగా ఉంటాడు

**మాజీ ఎమ్మెల్యే క్యాడర్ తో మాజీ ఎమ్మెల్యే భేటీ**



కావలి, మనం న్యూస్, సెప్టెంబరు 18: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కావలి మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి నివాసములో బుధవారం భేటీ అయ్యారు. వైసిపి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో జరిగిన సమావేశం అనంతరం కావలికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే పలు అంశాలపై నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించినట్లు తెలిసింది. అధైర్య పడకుండా పార్టీ బలోపేతానికి కృషి చెసి ఐక్యతతో ముందుకు సాగాలని, భవిష్యత్ వైసిపి పార్టీదే అని వారిలో ధైర్యం నింపినట్లు తెలుస్తుంది. అందరికీ పార్టీ, జగనన్న అండగా ఉంటారు అని సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.